BHARATH SAMACHAR DIGITAL

1, మార్చి 2026, ఆదివారం

భారత్ సమాచార్

# ఉపాధి హామీ కూలీలతో కలిసి పనిచేసిన డీసీసీ అధ్యక్షుడు



**భారత్ సమాచార్.నెట్, మెదక్ జిల్లా:** వికారాబాద్‌లో జరుగుతున్న రెండు తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణా తరగతుల్లో భాగంగా, ఎనిమిదో రోజు శనివారం ఉదయం మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ మదనపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న చెరువు పూడికతీత పనుల్లో ఆయన స్వయంగా పాల్గొని, కూలీలతో కలిసి పని చేశారు. అనంతరం వారి సమస్యలను, పని స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత యూపీఏ ప్రభుత్వ హయాంలో మన్మోహన్ సింగ్, సోనియా గాంధీలు గ్రామీణ ప్రాంతాల్లో కరువును తరిమికొట్టేందుకు ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. ఉపాధి హామీ పథకం కేవలం కూలీలకు పని కల్పించడమే కాకుండా, గ్రామీణ మౌలిక వసతుల కల్పనలో కీలక పాత్ర పోషిస్తోందని ఆయన పేర్కొన్నారు.

© 2026 Bharath Samachar